# సంపాదకీయము

కాలము నిరంతరము సాగిపోతూనేయుంటుంది. అది మార్పు చెందుతూ కొంతకాలం తరువాత తిరిగి మొదటికి వస్తుందని యనిపించినా అది పూర్వపు స్థితి కాదు. కాల చక్ర గమనం అలా మార్పు తెలియపరస్తూనేయుంటుంది. మార్పు కొందరి అంగీకారానంగీకారము పై ఆధారపడియుండదు. మార్పుకు కారణభూతులయినవారు వారు కాలగమనాన్ని నిర్దేశిస్తారు. కాలంలోని మార్పును ఎవ్వరాపలేరు. కాని దాని గతిని నిర్ణయించే వారు యుగకర్తలవుతారు.

యుగకర్తలు ప్రతిదినమూ రారు. కాని రోజులు యుగాలుగా గడుపుతున్నవారికి అటువంటివారు అలా వస్తే బాగుంటుందని అనిపించడములో తప్పులేదు. ఓ గురువుగారు కనిపించి మనకు కావలసిన ఉపదేశము చేసిన తర్వాత కనుమరగయినపుడు ఇంకొకరు మనకు దొరకరాయని అనిపించడము సహజము. ప్రతి విషయంలోనూ దీనిని మనం గమనించినా, అధ్యాత్మిక పయనంలో ఈ వేదన దుర్భరం. అలాంటి స్ఫూర్తి, స్పందన తిరిగి కలుగదాయని ఆశించడము సహజము.

అట్టి మనస్సులో ఈ ఆకాంక్ష నిరంతరమూ యుండి పరిష్కారము దొరికే వరకూ విశ్రమింపచేయక, గతి వెదకుచూ అందిన తీగనెల్లా పట్టుకొని కొద్దిరోజులు, యుగాలు గడిచినతర్వాత దాని నిరుపయోగాన్ని గ్రహించి, పునర్గమనము కొనసాగించి విసిగి, వేసారి, వైరాగ్యమవలంబించి అలమటించడము పూర్వుల పరిపాటి.

మన ఆది గురువు పూజ్య లాలాజీ గారు ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారము కనుగొని దానినమలుపరచి మనకు మన పూజ్య బాబూజీ గారిని పరిపూర్ణునిగా తీర్చిదిద్ది ఇంతవరకూ మానవాళిని అనుగ్రహించిన సమస్త మత ప్రభోదకుల ఆశీర్వాదము పరిపూర్ణముగా వారికందచేసి, ద్వాపర యుగ పురుషునికి ప్రియతమునిగ మలచి, ఆదిమూలముతో కలిపి ప్రాణాహుతికి ఆజ్యంపోసి దానిని తిరిగి మానవాళికి అనుగ్రహించి ప్రాణాహుతి యుగానికి ఆది పురుషుడయినాడని మనకందరికీ తెలుసు.

వారి 132వ జయంతిని తిరిగి ఈ సంవత్సరము కొనయాడగలుగడము కడు సంతోషకరమయిన సందర్భము. వారికి ప్రియతములయిన మీయందరితో ఈ సౌభాగ్యాన్ని పంచుకోవడం నాకు, మన గురువుగారి కృపావిశేషము.

(బసంత్ పంచమి సంచికః2005 12-1)